నేడు ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో 11వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం అమలుపై జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జి. రాజ్యలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలతో తెలిపారు. ఆమె మాట్లాడుతూ సఫాయి కర్మాచారీ చట్టం అమలుపై జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంను జిల్లా కలెక్టరు, చైర్మెన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సభ్యులందరూ హాజరు కావాలని తెలిపారు.

వీవోఏలకు మూడేళ్ల కాలపరిమితి రద్దు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట 36 గంటల ధర్నా
- వంటావార్పుతో నిరసన

సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్ ఎదుట వీవోఏల ధర్నా

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: ఏపి వెలుగు వీవోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరతూ సిఐటియు ఆధ్వర్యంలో 36 గంటల పాటు ధర్నా, వంటావార్పు కార్యక్రమంను మంగళవారం కలెక్టరేట్ వద్ద ఏపీ వెలుగు వీవోఏల జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీవోఏల సమస్యలు పరిష్కారం చేయకుండా గత నాలుగు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తుందని ఇప్పటికైనా వీవోఏల సమస్యలను పరిష్కరించాలని, రాబోయేది ఎన్నికల కాలమని గుర్తుపెట్టుకోవాలని లేకుంటే వైసిపి ప్రభుత్వానికి వీవోఏలు అందరూ ఐకమత్యం చేసి బుద్ధి చెప్పేందుకు సిద్ధం అవుతారని హెచ్చరించారు. మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, సిబిఓ హెచ్ఆర్ పాలసి అమలు చేయాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విఓల మెర్జ్ ఆపాలి, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని, లోకో యాప్ వర్క్ కోసం 5జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని, వాలంటీర్ ఐడితో విఓఎతో పనిచేయించరాదని, విఓఎ ఐడి ద్వారా పనిచేయించాలన్నారు. అలాగే 15 సంఘాల లోపు ఉన్న వీవోఏలకు వేతనాలు చెల్లించాలని, విఓల మెర్జ్ వలన ఉపాధి కోల్పోయిన వీవోఏలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంకు యూనియన్ జిల్లా అధ్యక్షులు జీను రాజశేఖర్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి పి.నాగరాజు, నాయకులు శ్రీధర్, మంగమ్మ, శేషాద్రి, శాంతి, చంద్రబాబు, మణి, విఓఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాత్రి కలెక్టరేట్ ఎదుట వీవోఏల నిద్ర

గిరిజన ప్రాంతాల్లో సమస్యలు గుర్తించాలి

గిరిజనుల సమస్యలపై అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా వ్యాప్తంగా గిరిజనులు ఉన్న ప్రాంతాలలో సమస్యలను వెంటనే గుర్తించాలని, గంగవరం మండలం కుయ్యవంకలో ఉంటున్న గిరిజనులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజనులకు ఉన్న సమస్యల, పరిష్కారం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగవరం మండలంలోని కుయ్యవంకలో నివసిస్తున్న 18 మందికి సంబంధించి నివాసస్థలాలను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఈప్రాంతంలో ఎక్కువగా ఏనుగులు సంచరిస్తున్నందున వారికి భద్రత ఉండేలా ఆ కాలనీ చుట్టూ కందకం ఏర్పాటు చేసేందుకు ట్రైకార్ నుంచి అనుమతి పొందుతామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో 15మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వడం జరిగిందని దానికి సంబంధించి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. పలమనేరు సమీపంలోని సాంబార్‌పూర్ గ్రామానికి రోడ్డు ఏర్పాటుకు సంబంధించి 0.95హెక్టార్ల భూమిని ఇచ్చేందుకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దేవళంపేట జగమర్ల రోడ్డు, వెదురుకుప్పం మండలంలో నక్కలపల్లి వద్ద రోడ్డు, పలమనేరు మండలంలో దొడ్డిపల్లి ఎస్టీ కాలనీకి సంబంధించి రోడ్డు సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి చైతన్య కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఏవైనా రోడ్లు 1980కి ముందు ఏర్పడి ఉంటే, ఈ ప్రాంతాలు గిరిజన ఆవాస ప్రాంతాలుగా ఉంటే వారికి వెంటనే ఇవ్వడానికి అనుమతి కోసం పంపడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్, బైరెడ్డిపల్లి, వెదురుకుప్పం జెడ్పిటిసిలు కేశవులు, సుకుమార్, ఆర్డీఓలు రేణుక, శివయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ ప్రసన్న, కిరణ్మయి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి పాల్గొన్నారు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను పాటించాలి

బయో వేస్ట్ విషయంలో నియమ నిబంధనలను తప్పనిసరి

అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు: కాలుష్య నియంత్రణ, బయో వేస్ట్ విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని వివిధ శాఖల పనితీరుకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కాలుష్య మండలి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రస్తుతం వివిధ శాఖల ద్వారా నివేదికలను కోరడం జరిగిందని అందుకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. మొదట జిల్లా సమాచారం మున్సిపల్ ప్రాంతాలలో వేస్ట్ మేనేజ్మెంట్‌కు సంబంధించి పాటిస్తున్న విధానం వివరాలు వాతావరణ కాలుష్యంకు సంబంధించి సంబంధిత శాఖలవారు నివేదికలను ఈనెల 15లోపల సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నివేదికలను సమర్పించే విధానంలో ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో చర్చించుకోవాలని అన్నారు. జిల్లాలో 349 ఆసుపత్రులు ఉన్నాయని 4700 పడకల సామర్థ్యం కలిగి ఉన్నాయని వీటికి సంబంధించి ఏ విధంగా సంబంధిత వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహించి ఏ ప్రాంతాలకు పంపబడుతోంది పూర్తిస్థాయిలో నివేదిక అందజేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1.5 టన్నులు రోజుకు రావడం జరుగుతోందని పచ్చికాపల్లం వద్ద ఉన్న ఇండస్ట్రీ ద్వారా 1.5 టన్నులు వేస్ట్ చేయబడుతుందని దీనికి నియమ నిబంధనలను పాటించాలన్నారు. ఈ రెండు కమిటీలకు సంబంధించి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉంటారని బయో వేస్ట్ కు సంబంధించి జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి, వాతావరణ కాలుష్యానికి సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి సభ్యులుగా ఉంటారని మిగతావారు సభ్యులుగా వ్యవహరిస్తారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాలుష్య మండలి ఈఈ నరేంద్రబాబు, ఎడి మధుసూదన్, డిడి మైన్స్ ప్రసాద్, డిటిసి నిరంజన్ రెడ్డి, డిపిఒ లక్ష్మి, ఎస్‌బిడి ఎస్‌పి శ్రీనివాసులు రెడ్డి, సిఎంసి చిత్తూరు, పిఈఎస్ ఆసుపత్రుల ప్రతినిధులు, చిత్తూరు నగర సహాయ కమిషనర్, పుంగనూరు, పలమనేరు, నగిరి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

అల్ట్రా స్కానింగ్ కేంద్రాలపై నిఘా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో పిసిపిఎన్ డిటి చట్టంను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పిసిపిఎన్ డిటి చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు సరిహద్దు ప్రాంతాల్లో గల అల్ట్రా స్కానింగ్ కేంద్రాలపై నిఘా పెంచాలన్నారు. చట్టఉల్లంఘనకు పాల్పడే వారిని గుర్తించి నివేదిక అందించాలని సూచించారు. స్కానింగ్ యంత్రాల దుర్వినియోగాన్ని అరికట్టడానికి అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్, పోలీస్‌శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ షాపుల తనిఖీల నివేదిక ప్రతినెలా సమర్పించాలని తెలిపారు. పుట్టబోయే శిశువుల లింగనిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధం అనే విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఆర్ఎంపీలు అందరికీ జిల్లాస్థాయిలో ఒక అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి, జిల్లా ఒకటవ అదనపు న్యాయాధికారి రమేష్, జిల్లా లెప్రసీ అండ్ ఎయిడ్స్ అండ్ టీబి అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవిరాజు, జిల్లా గణాంకాల అధికారి జార్జ్, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మాతా శిశు మరణాలు జరగకుండా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో రెండు నెలల్లో చోటు చేసుకున్న మాతా శిశు మరణాలపై సమీక్షించారు. ఆగస్టు–సెప్టెంబర్ నెలలో 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో చోటు చేసుకున్న ఐదు శిశు, ఒక మాత మరణాలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలతో ముఖాముఖిగా చర్చించి భవిష్యత్‌లో మాతాశిశు మరణాలు జరగకుండా, నివారణ చర్యలు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ స్థాయిలోని హైరిస్క్ గర్భవతులకు అన్ని పరీక్షలు నిర్వహించి ప్రణాళిక ద్వారా కాన్పుకు వారం రోజులు ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి, వారికి ఆర్థిక, రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. మొదటిసారి గర్భం దాల్చిన గర్భవతులపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. బిడ్డబిడ్డకు కనీసం మూడు సంవత్సరాలు కాలవ్యవధి ఉండేలా ఏఎన్ఎంలు గర్భవతులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులను అవలంబించేటట్లు చేయుట ద్వారా మాత శిశుమరణాలను తగ్గించాలన్నారు. తల్లికి అధిక రక్తపోటు, రక్తహీనత, పౌష్టికాహార లోపం వలన కాన్పు సమయంలో జరిగే శిశు మరణాలను వైద్యాధికారులు ముందస్తు ప్రణాళికల ద్వారా నివారించాలని, సరైన పద్ధతిలో కౌన్సిలింగ్ చేయాలని తెలియజేశారు. కాన్పు అయిన తరువాత వైద్యులు వైద్యసిబ్బంది బాలింతలను సందర్శించి తల్లీబిడ్డ ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్సలు అందించి మాతాశిశు మరణాలు జరగకుండా చూడాలన్నారు. జిల్లా ఆసుపత్రి నందు అవసరమైన డాక్టర్స్ మరియు సిబ్బందిని నియమించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఒ ప్రభావతిదేవి, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ రెడ్డి, నోడల్ అధికారి డాక్టర్ రవిరాజు అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

నియోజకవర్గ సమస్యలపై అధికారులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలోని వివిధ నియోజకవర్గవర్గాలకు సంబంధించి చేపట్టాల్సిన పనులు గురించి నియోజకవర్గాల అభివృద్ధి సమావేశంలో నిర్ణయించిన మేరకు పై అధికారులకు ప్రతిపాదనలు పంపాల్సి ఉంటే వెంటనే వాటిని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ వివిధశాఖల అధికారులతో నియోజకవర్గాల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి చేపట్టాల్సిన పనులు గురించి చర్చించేందుకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులతో నియోజకవర్గ సమావేశాలు నిర్వహించడం జరిగిందని పనులకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకురావడం జరిగిందని ఈ ప్రతిపాదనలకు ఉన్నతాధికారుల నుంచి అనుమతి అవసరం ఉంటుందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలను వెంటనే తయారు చేయాలన్నారు. ప్రధానంగా రోడ్లు భవనాలు శాఖలకు సంబంధించి మార్పులు, చేర్పులు అడగడం జరిగిందని అదేవిధంగా మార్కెట్ కమిటీలకు సంబంధించి ఇరిగేషన్ శాఖకు, రోడ్లు భవనాల శాఖకు, సమ్మర్ స్టోరేజ్ బ్యాంకులకు సంబంధించి భూ సేకరణ, మున్సిపాలిటీలలో చేపట్టాల్సిన పనులు లాంటి కార్యక్రమాలను ప్రతిపాదించడం జరిగిందని ఈ ప్రతిపాదిత పనుల ఆమోదం కోసం ప్రభుత్వ అనుమతులకు లేఖలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్వో రాజశేఖర్, డిప్యూటీ ట్రైనీకలెక్టర్లు లక్ష్మీప్రసన్న, కిరణ్మయి, హౌసింగ్ పీడీ పద్మనాభం, ఎస్ ఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ మదన్ మోహన్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ విజయ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు, ఆర్డీవోలు రేణుక శివయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అండగా ఉంటాం: కమిషనర్

ఘనంగా ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిరాశ్రయులకు అండగా ఉంటూ వారికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అరుణ తెలిపారు. మంగళవారం మెప్మా, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సపోర్ట్ సంస్థ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలో ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అరుణ, అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సపోర్ట్ సంస్థ నిర్వాహకులు జోసెఫ్ రాజ్ ఆధ్వర్యంలో నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రమం పొందుతున్న వారిని ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నిరాశ్రయుల రహిత సమాజ నిర్మాణానికి నగరపాలక సంస్థ మెప్మా సహకారంతో సపోర్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిరాశ్రయుల వసతి గృహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పుట్టుకతోనే ఎవరు నిరాశ్రయులు కాదని, బంధాలు విడిపోవడంతో నిరాశ్రయులు అవుతున్నారని అన్నారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అర్బన్ నైట్ షెల్టర్లను ఏర్పాటు చేసిందన్నారు. సపోర్ట్‌సంస్థ ఆధ్వర్యంలో నిరాశ్రయుల వసతిగృహాన్ని నిర్వహిస్తున్నామని ప్రతిఒక్కరికి అన్ని రకాలైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డు, పింఛన్ పత్రాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా సపోర్ట్ సంస్థ నిర్వాహకులు జోసఫ్ రాజు మాట్లాడుతూ వసతి గృహాల నిర్వహణకు చిత్తూరు నగర కమిషనర్, మెప్మా అధికారుల సహకారంతో మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్, మెప్మా సీఎంఎం గోపి, వసతి గృహ సిబ్బంది ప్రమీల ప్రసన్న, ఇంద్రాణి, రఘుపతి, జయంతి, శ్రీనివాసన్ నిరాశ్రయులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న నగర కమిషనర్

మానసిక ప్రశాంతతోనే పరిపూర్ణ ఆరోగ్యం

సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మానసిక ప్రశాంతత ఉన్నప్పుడే మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలుగుతారని, మానసిక ఆరోగ్యంపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని జిల్లాన్యాయ సేవాధికార సెక్రటరీ సీనియర్ సివిల్‌జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ తెలిపారు. మంగళవారం 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ.ప్రభావతిదేవి ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ సమక్షంలో అపోలో నర్సింగ్ స్టూడెంట్స్ ద్వారా ర్యాలీని సీనియర్ సివిల్ జడ్జి ప్రారంభించారు. ఈసందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 10వ తేదీన మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. యాంత్రిక జీవనంలో పెరుగుతున్న మానసిక సమస్యలు, ఫోన్లు, టీవీలతో ఎక్కువగా కాలక్షేపం చేయడం, మరోవైపు ఆశ, అత్యాశ పెరిగిపోయి జీవితంలో సంతృప్తి అనేది లేకుండా పోయిందన్నారు. దీని వలన టెన్షన్, డిప్రెషన్ అధికమయ్యాయని, మరోవైపు రక్తపోటు, మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులు పెరిగిపోతున్నాయని, ఆరోగ్యకర జీవన శైలి లేక వివిధ రకాల మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. మానసిక ప్రశాంతత ఉన్నప్పుడే మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలుగుతారని, మానసిక ఆరోగ్యం పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్, డాక్టర్ సందీప్, శ్రీవాణి హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

సుస్థిర లక్ష్యాల్లో భాగంగా గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి- చిత్తూరు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా గ్రామాల అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తిచేస్తూ సంబంధిత యాప్‌లో వివరాలను నమోదు చేయాలని జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలో డివిజన్‌ల వారీగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు డివిజనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీ, మండల లెవెల్ మానిటరింగ్ కమిటీలో మండలస్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ నిమిత్తం పలమనేరు డివిజన్ వారికి మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ పలమనేరులో, కుప్పం డివిజన్‌కు సంబంధించి కుప్పం ఎంపీడీఓ ఆఫీస్‌లో శిక్షణా కార్యక్రమాలకు జడ్పీ సీఈఓ ఇన్చార్జిగా, నగరి డివిజన్‌కు సంబంధించి నగరి వెలుగు ఆఫీస్‌లో, చిత్తూరు డివిజన్‌కు సంబంధించి జడ్పీ మీటింగ్ సమావేశం మందిరంలో జరిగిన వర్క్‌షాప్‌కు డిపిఓ ఇన్చార్జిగా ఉండి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సిఈఓ, డిపిఓ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు రాష్ట్రప్రభుత్వం విధివిధానాలను రూపొందించిందని, లక్ష్యాలను సాధించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు పేదరిక నిర్మూలన, ఆరోగ్యకర జీవన విధానం, తాగునీటి వసతి, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పన, సామాజిక భద్రత, సుపరిపాలన వంటి అంశాలలో సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు గల సూచికలకు సంబంధించిన అవగాహన పెంచుకోవాలని అన్నారు. గ్రామ స్థాయిలో వివరాలు అక్టోబర్ 12 లోపు సేకరణ పూర్తి కావాలని, వ్యాలిడేషన్ ప్రక్రియ అక్టోబర్ 25 లోపు పూర్తి చేయాలని, అక్టోబర్ 31 లోపు పూర్తి కావాలని తెలిపారు. పలమనేరు, కుప్పంలో ఆర్డీఓ శివయ్య, డిఎల్‌డిఓ ఉమావాణి, డిపిఆర్సి డిస్టిక్ కోఆర్డినేటర్ షణ్ముగం, నగరి, చిత్తూరులో ఆర్డీఓలు సుజనా, రేణుకా, డిఎల్‌డిఓ రవికుమార్, సంబంధిత డివిజన్స్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ

నిర్మాణాలను వేగవంతం చేయండి: జెసి

బిఎంసి నిర్మాణాలపై అధికారులతో సమీక్షిస్తున్న జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బిఎంసియుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని, ప్రారంభించనున్న కేంద్రాలలో రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఉదయం అమూల్ ప్రతినిధితో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ప్రారంభం కానున్న బిఎంసియుల పనులు వేగవంతం చేయాలని, పశుసంవర్ధక శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలించాలని ఆదేశించారు. చెక్‌లిస్ట్ ప్రకారం పనులను పూర్తి చేయాలని, ప్రారంభించనున్న బిఎంసియుల పరిధిలోని రైతుల బ్యాంక్ ఖాతాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరలో ప్రారంభించనున్న 11 మండలాల్లో గల బిఎంసియుల పరిధిలో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డెయిరీ డెవలప్‌మెంట్ అధికారి రవిచంద్రన్, డిసిఓ బ్రహ్మానంద రెడ్డి, డిసిసిబిఏ జీఎం సురేష్ బాబు, పశుసంవర్ధక శాఖ అధికారులు ఆరిఫ్, చంద్రశేఖర్ అమూల్ ప్రతినిధి నవీన్ పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ దుకాణాలు స్వాధీనం

నగరపాలక సంస్థ దుకాణాలను స్వాధీనం చేసుకుంటున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎమ్మెస్సార్ కాంప్లెక్స్ వద్దనున్న ఖాళీ స్థలంలో నిర్మించిన ఏడు తాత్కాలిక దుకాణాలను నగరపాలక సంస్థ అధికారులు మంగళవారం సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. నగర కమిషనర్ జె.అరుణ ఆధ్వర్యంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఆర్వో గోపాలకష్ణ వర్మ, రెవెన్యూ అధికారులు దుకాణాలను సీజ్ చేశారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఎమ్మెస్సార్ కాంప్లెక్స్ వద్దన్న ఖాళీ స్థలంలో మూడు సంవత్సరాల పాటు తాత్కాలికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి 2016లో లీజుకి ఇవ్వడం జరిగిందన్నారు. 2019లో దుకాణాలు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై లీజుదారులు రాష్ట్ర హైకోర్టులో దావా వేశారని, 5.9.2023న లీజుదారులు వేసిన దావాను హైకోర్టు డిస్మిస్ చేయడంతో నగరపాలక సంస్థ అధికారులు తత్కాలికంగా నిర్మించిన దుకాణాలను మంగళవారం స్వాధీనం చేసుకున్నారు.

హంద్రీనీవా కాలువ సమస్యలు పరిష్కారం

నీరు వేగవంతంగా వచ్చేటట్లు చూడాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లాలోని పడమటి ప్రాంత ప్రజలకు తలమానికమైన హంద్రీనీవా కాలువ పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని, పుంగనూరు బ్రాంచ్ కెనాల్, కుప్పం బ్రాంచ్ కెనాల్‌ల ద్వారా కుప్పం మండలంలోని పరమ సముద్రం చెరువుకు నీరు చేరేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. జిల్లా కలెక్టర్ మంగళవారం మధ్యాహ్నం కుప్పం బ్రాంచ్‌కెనాల్‌కు సంబంధించి వివిధశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలోని చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి నీటి విడుదల ప్రారంభమైందని హంద్రీనీవా కాలువకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నీరు కుప్పం మండలంలోని పరమసముద్రం చెరువుకు చేరేంతవరకు ఇంజనీరింగ్ అధికారులు అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అదేవిధంగా జిల్లాలో చేపట్టాలని భావించిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి అటవీ భూముల సేకరణ ఎంత అవసరం అవుతుందో అని ఆయా మండల రెవెన్యూ అధికారులతో వివరాలు సేకరించాలని ఫారెస్ట్ భూములు అయితే ఫారెస్ట్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, జిల్లా ఫారెస్ట్ అధికారి చైతన్య కుమార్ రెడ్డి, హంద్రీనీవా ఎస్ఈ రాజగోపాల్, కుప్పం బ్రాంచ్ కెనాల్ ఈఈ రమేష్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్, ఆర్డీఓలు రేణుక, శివయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ ప్రసన్న, కిరణ్మయి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో కార్పొరేట్ వైద్యసేవలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందుతోందని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. మంగళవారం నగర పాలక సంస్థ మురకంబట్టు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని చక్కెర కర్మాగారం కళ్యాణ మండపంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. కమిషనర్ శిబిరానికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని, టోకెన్లు పొందినవారు నిర్దేశించిన కౌంటర్లకు వెళ్లి వైద్యపరీక్షలు చేయించుకునేలా సిబ్బంది సాయం చేయాలన్నారు. ప్రజలకు ఓపిగ్గా వైద్యసేవలు అందించాలని సూచించారు. అందుతున్న వైద్యసేవలపై మహిళలు, వృద్ధులతో మాట్లాడారు. ఐసీడీఎస్, డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను పరిశీలించారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు శ్రీకాంత్, స్వరూప రాణి, సునీత, నవీన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, సీఎంఎం గోపి, ఏసీపీ రామకష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కలున్నాయి.. పిక్కలు జాగ్రత్త

- వరుస కుక్కకాట్లతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు - ద్విచక్ర వాహనాలపై ఎగబడుతున్న వైనం - పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి వెదురుకుప్పం: గ్రామాలలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ స్థానికులను బెంబేలెత్తిస్తున్నాయి. ఎక్కడ చూసినా గుంపులుగా సంచరిస్తూ పాదచారులపై విరుచుకుపడి దాడులకు తెగబడుతున్నాయి. మండలంలోని 25పంచాయతీలలో గ్రామ సింహాల ప్రజలను గాయాలపాలు చేస్తూ ఆసుపత్రిపాలు చేస్తున్నాయని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా వెదురుకుప్పం, చవటగుంట, పాతగుంట, జక్కదొన, పచ్చికాపల్లం, మొరవ, దేవళంపేట ప్రధాన కూడళ్లలో కుక్కల బెడద అధికంగా ఉంటుంది. చికెన్ సెంటర్ నిర్వాహకులు వ్యర్థాలను ఎక్కడికక్కడే పారబోస్తుండడంతో అక్కడ చేరిన కుక్కలు క్రూరంగా తయారై ఇలా జనాలపై దాడులకు తెగబడుతున్నాయని స్థానికులంటున్నారు. ద్విచక్ర వాహనాలను వెంబడించి మరీ తరుముతున్నాయి. దీంతో అనేక మంది చోదకులు అదుపుతప్పి ప్రమాద పాలవుతున్నారు. ఇవే కాకుండా గ్రామాలల్లోని కోళ్లు, గొర్రెలు, పొట్టేళ్లు, మేకలు, ఆవులపై దాడి చేస్తున్నాయని జీవాల కాపరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సెప్టెంబర్ నెలలోనే 36మంది కుక్క కాటుకు గురైయ్యారంటే పరిస్థితి ఎంతో ఇట్టే అర్థమవుతోంది. గతంలో బ్రాహ్మనపల్లికి చెందిన ఓ రైతుకు సంబంధించి 15గొర్రెలను చంపేశాయి. ప్రజలతో పాటు జంతువులపై దాడి చేసి గాయపరుస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలువురు మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

కుక్కకాటుకి గురైన చిన్నారి

కుక్క కరిస్తే వెంటనే ఆసుపత్రికి రండి..

కుక్క కరిచిన వెంటనే ఆసుపత్రికి వచ్చి ప్రథమ చికిత్స చేయించుకుని ఇంజక్షన్లు వేయించుకోండి. పనస పాలు, జిల్లేడు పాలు పెట్టడం, వంటి నాటు వైద్యాలు చేయకండి.. కుక్క కాటు పడిన వెంటనే సోపుతో శుభ్రంగా కడిగేయండి. ముఖంపై కాటు ఉంటే తిరుపతి ఆసుపత్రికి వెళ్లండి. **- డాక్టర్ సురేఖ, వైద్య అధికారి, పచ్చికాపల్లం**

సమస్యను పరిష్కరిస్తాం..

గ్రామాలలో వీధి కుక్కల సమస్య అధికంగా ఉన్నాయని తెలియవచ్చింది. సచివాలయ డిడిఓలను సమావేశపరిచి, సమస్యను ఎలా అధిగమించాలో చర్చించి, సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతాం. పైస్థాయి అధికారులకు తెలియపరుస్తాం. వారి సలహాలు సూచనలు తీసుకుంటాం. **- సుధాకర్ రావు, ఎంపీడీవో వెదురుకుప్పం**

కలెక్టర్‌కు వీఆర్వోలు కృతజ్ఞతలు

ప్రజాశక్తి- చిత్తూరు: రెవెన్యూ శాఖలో ఎన్నోఏళ్లుగా విఆర్ఓలు పనిచేసిన వారికి సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించినందుకుగాను కలెక్టర్ ఎస్. షన్మోహన్‌ను మంగళవారం జిల్లా సచివాలయంలో విఆర్ఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలాజీ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మనాభం, జిల్లా సహా ధ్యక్షులు హనుమంతరావు, ప్రమోషన్లు పొందిన వీఆర్వోలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

త్రోబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-సోమల: రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పిడి కరుణానిధి తెలిపారు. ఈ నెల 9న సోమవారం నగిరిలో నిర్వహించిన అండర్14 త్రోబాల్ పోటీలలో 9వ తరగతి విద్యార్థులు కార్తీక్, హేమనిధి ప్రతిభ కనబరిచారన్నారు. అందులో వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. త్వరలో కర్నూలు జిల్లా నంద్యాలలో జరగబోయే పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు.

మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు

ప్రజాశక్తి-పలమనేరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పలువురు నేతలు కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విజయవాడలో మంత్రిని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఏఎంసి చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట మర్లపల్లి సర్పంచ్ మురళి, క్యూడీస్ రాజేష్‌లు ఉన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు చెబుతున్న నేతలు

కరెంటు బిల్లులు.. బాదుడే బాదుడు!

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: గృహ వినియోగదారులకు విద్యుత్తు బి ల్లుల భారం పెను భారంగా మారింది. నిరుపేదలకు అధిక బి ల్లులు వడ్డిస్తూ ప్రభుత్వం నడ్డి విరుస్తోందని సామాన్యులు లబోదిబోమంటున్నారు. పథకాలు ఇలా ఇచ్చి అలా చార్జీల మోత మోగి స్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. 138యూనిట్లకి రూ. 495 విద్యుత్ చార్జీని చూపించి అదనంగా రూ.294చార్జీలతో రూ.734 బిల్లులు ఇస్తుండడంతో వినియోగదారులు కంగుతిం టున్నారు. ఉపాధి పనులు తక్కువ ప్రభుత్వానికి తిరిగి చెల్లించే ఛార్జీలు ఎక్కువైపోతున్నాయని వాపోతున్నారు. వాడిన విద్యుత్‌కి మాత్రమే చార్జీలు వసూలు చేసే విధానాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు విద్యుత్ బిల్లు లు నమోదులో తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: జగనన్న గోరుముద్దలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీపీ లత బాలాజీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్) ఆవరణంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసమే రాష్ట్ర ప్రభుత్వం విందు భోజనాలతో కూడిన మెనూ ఏర్పాటు చేసిందన్నారు. వంట కార్మీకులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం చేశారు. అలాగే పాఠశాల రికారులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విమల, విజయలక్ష్మి, నాగరాజు, రామ్మూర్తి, కాశి, వెంకటలక్ష్మి, పాఠశాల కమిటీ చైర్మన్ ప్రసాద్, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

స.హ చట్టం దినోత్సవాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి రొంపిచెర్ల: మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం-2005 దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయి ద్వారక డిగ్రీ కళాశాలలో సమాచార హక్కు చట్టం-2005 గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చిత్తూరు జిల్లా ఆర్టిఐ కన్వీనర్ డాక్టర్ టిరఘునాథ్, కోకన్వీనర్ మల్లేపల్లి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మండలానికి చెందిన ప్రభుత్వ యంత్రాంగం ఎమ్మార్వో,ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్, మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొంటున్నారని తెలియజేశారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వారి సమస్యలు, అభిప్రాయాలను విన్నవించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయాలన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- నగరి: అర్హులైన పారిశుద్ధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అన్నారు. నగరి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆయన మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అర్హులైన పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. అంశాన్ని పరిశీలిస్తానని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు. పట్టణ నాయ కులు భాషా, శేఖర్, విజయకుమార్, మున్సిపల్ వ ర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి, సతీష్, రాజేంద్ర, చిన్న రాజ్, అయ్యప్ప, పార్వతీ, ఎల్లమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు నివారించాలి

ప్రజాశక్తి-రొంపిచెర్ల: మాతా శిశు మరణాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఆరోగ్య వైద్యాధికారులు డాక్టర్ రిజ్వాన్, డాక్టర్ దినేష్ కుమార్ నాయక్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంను నిర్వహించారు.వారు మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలని కోరారు. ఆ తరువాత స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మెంటల్ హెల్త్ డే కార్యక్రమంను నిర్వహించారు. మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సూపర్వైజర్ పంకజ, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి

ఎంపీపీ యువరాజ్

ప్రజాశక్తి-వి కోట: ప్రభుత్వ చేపట్టే అభివృద్ధి పనులకు ప్రజలు సహకరి ంచాలని ఎంపీపీ యువరాజ్ కోరారు. మండలంలోని తిమ్మరా జుపురం గ్రామంలో అధికారుడ సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. అదే గ్రామంలో ఉంటున్న రైతు తన పట్టా భూమి ఉందని, తన జాగా విడిచి రోడ్డు వేయాలని ఆక్షేపించారు. విషయాన్ని గ్రామ స్తులు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం గ్రామానికి వచ్చిన ఎంపిపి రైతుతో సానుకూలంగా చర్చించి, భూమిని సర్వే చేసిన తదుపరి సమస్య పరిష్కరించాక రోడ్డు నిర్మాణం చేపడతామని హా మీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డ్రైనేజ్ కాలువలు, వీధి ల లైట్ల సమస్యను ఎంపిపి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే ప్రజలు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. సీ.సీ.రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజ్ కాలువలను వేస్తామని పేర్కొ న్నారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లోకేష్, స్థానిక నాయకులు వెంకటారెడ్డి, బాలవర్దన్, చంద్రప్ప, విశ్వనాథ్ పాల్గొన్నారు.

స్వర్ణ పతకాలు సాధించిన డిగ్రీ విద్యార్థులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: పెంకాక్ సిలాట్ క్రీడలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వర్ణ పతకాన్ని సాధించారు. కేరళలోని ఓడ్లు అబ్బూర్జ్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించిన సౌత్ జోన్ చాంపియన్ షిప్ పోటీలలో కార్వే టినగరం ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కన బరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి తెలిపారు. మం గళవారం పతకాలు అందుకున్న విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించే విద్యా ర్థులకు కళాశాల చేయూతనిస్తూ ప్రోత్సాహిస్తున్నారు.కళాశాలలో బీఎస్సీ (కంప్యూటర్ సైన్సు) మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.గౌతమ్, డి.లోకేష్ చాంపియన్ షిప్ లో ఈ పతకాలన్ని సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య అధ్యాపకులు జోగిప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీఎస్ లత, అధ్యాపకులు లావణ్య పలువురు ఉన్నారు.

మెప్మా దందాలపై కమిషనర్ విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: మెప్మాలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించిన మెప్మా పరిధిలో డ్వాక్రా మహిళల పొదుపు సంఘాలు మహిళలు వారి పొదుపు కోసం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకోవడానికి పెట్టుకున్న డ్వాక్రా గ్రూపులకు అనుసంధానంగా రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సిటీమిషన్ మేనేజర్లు డ్వాక్రా గ్రూపులను పర్యవేక్షిస్తూంటారని తెలిపారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు బ్యాంకు ద్వారా రుణం పొందాలంటే రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్, సిటీ మిషన్ మేనేజర్ వీరి సహకారం అవసరం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో డ్వాక్రా మహిళా గ్రూపుల వద్ద బ్యాంకుల ద్వారా పొందాలంటే వారికి ఎంతోకొంత ఇవ్వాల్సిందే లేకపోతే ఏదో ఒక సాకు చెప్పి గ్రూపుల పైన తప్పుడు సమాచారం అధికారులకు చెప్పి రుణాలను ఆపేస్తారని ఆరోపించారు. మహిళ గ్రూప్ లీడర్లు వారిని ప్రశ్నిస్తే ఏదో ఒక సాకు చెప్పి గ్రూపుల పైన తప్పుడు సమాచారం అందించి నిలిపివేస్తారని ఇటువంటి వారిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐఎస్ఓ గుర్తింపుకు వికోట పంచాయతీ ఎంపిక

ప్రజాశక్తి-వి కోట: ఐఎస్ఓ గుర్తింపునకు వికోట గ్రామ పంచాయతీ ఎంపికైంది. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ ధవీకరణకు చిత్తూరు జిల్లాలో వీకోట గ్రామపంచాయతీని మోడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎంపిక చేశారు. పంచాయతీ పని తీరును కేరళ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారి శ్రీరిష మం గళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న మౌలిక సదుపాయాలను, సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు రాబోవు కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స మీక్షించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రజలకు విలువలతో కూడిన నాణ్యమైన సేవలందించేందుకు, నిధుల దుర్వి నియోగాన్ని అరికట్టి పారదర్శక పాలన అందించేందుకు దోహ దపడుతుందన్నారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు అర్థమయ్యే విధంగా 26 రకాల బోర్డులు ఏర్పాటు చేయాలని, కార్యాలయ ఉద్యో గులకు ఏడు రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తొమ్మిది రకాలు రికార్డులు అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఐఎస్ఓకు సంబంధించిన పలు రికార్డులను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుత గ్రామపంచాయతీ పనితీరు ప ట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. అంతకు ముందు పంచాయతీ సర్పంచ్ పిఎన్ లక్ష్మి ఆధ్వర్యంలో సాధర స్వాగతం పలికారు. చిత్తూరు జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి మేమెంటోతో ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంగారుపాల్యం ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, వీకోట ఈవో యాదవపతి , ఇఓఆర్‌డి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఓరియంటేషన్ ప్రోగాం



ప్రజాశక్తి-కుప్పం: కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యా ర్థులకు ఓరి యెంటేషన్ కార్య క్రమం మంగళవారం ఘనంగా జరిగింది. నూతన విద్యా ర్థులకు స్వాగత పరిచయ కార్యక్రమం, రెండు రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రాంను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బి.సి.నాగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో యువతకు ఇంజినీరింగ్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత, పట్టుదల, సాధించాలన్న తపన అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ కళాశాలలో అత్యాధునిక లైబ్రరీ, ల్యాబ్ లతోపాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన అందిస్తున్నామన్నారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణ, సానుకూల ఆలోచనా విధానం పెంపొందించుకోవలన్నారు. కళాశాల చీఫ్ ఎగ్జిగబోట్ ఆఫీషర్ సాగర్‌రాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధాకరబాబు, వైస్‌ప్రిన్సిపాల్ ఎస్. భాస్కరన్, డైరెక్టర్ కోదండరామయ్య, విభాగ అధిపతులు మాదవన్, హెచ్‌ఓడిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాబును విడిచిపెట్టే వరకూ పోరాటం

ప్రజాశక్తి-కుప్పం: టిడిపి అధినేత చంద్రబాబును విడుదల చేసేంతవరకు తమ పోరాటం ఆపేది లేదని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. మంగళవారం కుప్పం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై క్యాడర్‌తో చర్చించామన్నారు. ఇప్పటివరకు టిడిపి నాయకులు చేపట్టిన నిరసన, దీక్ష, ర్యాలీ, వివిధ దేవాలయాలలో పూజలు వంటి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వివిధ కార్యక్రమాలలో తెలుగు మహిళలు వినూత్న పద్ధతిలో అమ్మవారి వేషధారణలో నిరసన తెలియజేసిన విధానాన్ని గుర్తు చేశారు. ఈ విషయంగా ఎమ్మెల్సీ భరత్ పేరుపై ఉన్న ఫేస్బుక్ ఖాతా నందు మహిళలను కించపరుస్తూ పోస్ట్ పెట్టడంపై తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. ఆ విషయంగా మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కాగా భరత్ స్పందిస్తూ ఫేస్బుక్ పోస్టుకు తమకు సంబంధం లేదని తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామనడం బాధాకరమన్నారు. ఈ ఫేస్బుక్ ఖాతాను గుడుపల్లి మండలం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ రెబల్ శివ ప్రారంభించినట్టు తెలిపారు. మహిళలను కించపరిచేలా పోస్టింగ్ పెట్టడానికి ముందే ఖాతా పేరును ఎమ్మెల్సీ భరత్ అన్న పేరు మీద మార్చారని, మహిళలు పోలీసులను ఆశ్రయించిన తరువాత సదరి ఫేస్బుక్ ఖాతాను భీమా వైయస్సార్ కుప్పం అన్న పేరు మీద మార్చడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి సాక్షాదారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. అనంతరం ఓటరు జాబితా పరిశీలనపై స్పందిస్తూ ఇప్పటికే జాబితా పరిశీలన దాదాపుగా పూర్తయిందన్నారు. ఈనెల 27 నుంచి ప్రభుత్వం ఓటరు జాబితా పరిశీలన పూర్తి చేసి జాబితాను విడుదల చేయనున్నట్టు తెలిపారు. అనంతరం వారు విడుదల చేసిన జాబితా ప్రకారం టిడిపి బూతు స్థాయి నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతారని అన్నారు. ఓటరు పరిశీలనలో ప్రభుత్వ ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ఏదైనా పొరపాట్లకు పాల్పడితే చట్టరీత్యా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

వెదురుకుప్పం: టిడిపి అధినేత చంద్రబాబు నిర్దోషిగా త్వరగా జైలునుంచి బయటికి రావాలని ఆ పార్టీ నేతలు పూజలు చేశారు. మంగళవారం మండలంలోని చవటగుంట ఆవుదేవర నంధీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేసి క్షేమంగా బయటకు రావాలని ప్రార్థించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి శ్రీరాములురెడ్డి, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి రజినీకాంత్, నాయకులు పోటుగారి గంగయ్య, వరప్రసాద్ పి.వెంకటేష్, దామోదర్ రెడ్డి, మురళి, వాసు, రామచంద్రయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మాజీ సీఎం చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని టిడిపి నేతలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్‌నెల్లేపల్లెలో చెంగ్రాయస్వామిగుడిలో, మోతరంగనపల్లెలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి దేవ సుందరం, మండల ప్రధాన కార్యదర్శి జ్యోతిశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముత్యాలమ్మకు, కడపగుంట గంగమ్మ గుడిలో నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి చిదంబరం ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వెంకటపతిరెడ్డి, మురళి రెడ్డి, పట్టాభి రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, జ్యోతిశ్వరన్, భూపాలన్, నిర్మల, జయప్రకాష్, గిరిలతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: కుల మతాలకు అతీతంగా స్కిల్ డెవలప్మెంట్ లో యువతకు లక్షలాది మందికి ఉద్యోగాలు రావడం నేరమా? ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ మార్చాలన్నది నేరమా? అని నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ అన్నారు. మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చంద్రబాబుపై కక్ష సాధింపు దిగిందన్నారు. అధికార పార్టీ కుట్రపూరితంగా బాబును ఇబ్బందులకు గురిచేస్తోందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో గంధమనేని రాజశేఖర్ నాయుడు ప్రధాన కార్యదర్శి దాము మోహన్ నాయుడు సిద్దయ్య శెట్టి వేమన నాయుడు మాధవ నాయుడు భాస్కర్ నాయుడు గురునాథం కుప్పయ్య చంద్రారెడ్డి భూపతి రెడ్డి ధనంజేయులు ఆరు మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇంచార్జ్

రామకుప్పం: చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ రామకుప్పంలో మంగళవారం టిడిపి నేతలు కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బిఎస్ సలాం, మాజీ సర్పంచ్లు జి.రామకష్ణప్ప, మహమ్మద్ రఫీ, మాజీ ఎంపిటిసి అల్లి శ్రీను, సుబ్రీ, బాలరాజు, ఆర్ శంకర్, నరసింహ, ఆఫీజ్, నదీమ్, సతీష్ , మంజునాథ్, అవినాష్, శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: నిజాయితీకి సంకెళ్లు వేసి నిర్బంధించారని ఏ తప్పు చేయని తమ అధినేత చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టడం దారుణమంటూ పలమనేరు టిడిపి నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానిక కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 టెంకాయలను కొట్టి స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.బి.సి. కుట్టి, గిరిబాబు, గ్యాస్ నాగరాజు, ఖాజా పీర్,సుబ్రహ్మణ్యం పిళ్ళే, మదన్, శ్రీధర్, రమేష్,లోకేష్, వీరప్ప, శీనా, సుధాకర్, సురేంద్ర, చెన్నరాయప్ప, మంజు, సురేష్,వెంకటరమణ,సుబ్బ నాగయ్య, పర్వీన్, బాబ్జాన్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజల అనంతరం పలమనేరు టిడిపి నాయకులు

జిడి నెల్లూరులో..



క్రైం న్యూస్

ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడి ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన తిరుపతి- మదనపల్లి జాతీయ రహదారిలో బండక్రింద పల్లి, విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా సోమవారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. రేణిగుంట మండలం బుగ్గ వీధికి చెందిన కార్పెంటర్ సుధాకర్ ఆచారి (52), కలికిరి నుంచి తిరుపతికి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా రొంపిచెర్ల మండలం, బోనంవారిపల్లికి చెందిన కేశవరెడ్డి (49), సొరకాయలు (73) ద్విచక్ర వాహనంలో పీలేరుకు వెళుతుండగా బండక్రిందపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఢీకొన్నారు. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108లో చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేశవరెడ్డి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. సుధాకర్ ఆచారి తలలో గాయం కావడంతో ఆరు కుట్లు పడ్డాయి. సొంకాయలుకు చికిత్స చేస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కష్ణయ్య తెలిపారు.

ముగ్గురు మట్కా జూదరులు అరెస్ట్

రూ.2 లక్షలు స్వాధీనం

ముద్దాయిలను చూపుతున్న నగరి సిఐ సురేష్

ప్రజాశక్తి - నగరి: నగరి మండలంలోని నగరి- పల్లిపట్టు రోడ్డు, కరకంటపురం - తెరని టిజంక్షన్ వద్ద గల మర్రిచెట్టు వెనక వైపు మట్కా జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నగరి సిఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తమకు అందిన రహస్య సమాచారం మేరకు తన సిబ్బంది కలసి వెళ్ళగా ముగ్గరు వ్యక్తులును అరెస్టు చేసినట్లు తెలిపారు. మటక్కా జూదం ఆడుతూ పటుబడిన వారిలో నగరి మునిసిపాలిటి పరిధిలోని ఎన్టిఆర్ నగర్ పుదుపేటకు చెందిన టి.బాలాజీ,(28), ఏకాంబరకుప్పం ప్రకాశం స్ట్రీట్ కు చెందిన జెపి సుబ్రహ్మణ్యం (51), ఎస్వి కొయిల్ స్ట్రీట్‌కు చెందిన పురుషోత్తం (45)లు ఉన్నారు. వీరి అరెస్టు చేసి వీరి నుంచి రూ.2లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి కోర్టుకు తంలించామన్నారు. ముద్దాయిలను పట్టుకొనడంలో ప్రతిభ కనబరిచిన నగరి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ధన కోటి, శేఖర్‌లను పోలీస్ అధికారులు ప్రశంసించారని సిఐ సురేష్ తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష - పేదలకు రక్ష

రోగులకు కేస్ షిట్ అందిస్తున్న డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి

ప్రజాశక్తి కార్వేటినగరం: ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. మంగళవారం కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ధనంజయ వర్మ, ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రికి దిటుగా జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్యం అందిస్తున్నరని కృపాలక్ష్మి అన్నారు. ప్రతి ఇంట్లోని రోగుల వివరాలను సేకరించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ చూసుకోవాలని తెలిపారు. పేదల కోసమే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఎంపీపీ లతబాలాజీ తెలిపారు.105 రకాల మందులు ఇష్టంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కంటే చూపు లేని వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్నం ప్రభాకర్ రెడ్డి, వైద్య అధికారులు యూసఫ్,హేమశ్రీ,మురళి శివరాం, పంచాయతీ ఈవో మణి, సెల్వి, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, బిల్ కలెక్టర్ హరికష్ణ, సచివాలయ సిబ్బంది గోపి వార్డు సభ్యులు దొరబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని గుండ్ల కట్టమంచి సచివాలయంలో గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. తుంబ కుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చెంగల్ రాయుడు శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: మండలంలోని శెట్టివానాత్తం సచివాలయ పరిధిలో వైద్య శిభిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో కష్ణయ్య, తాసిల్దార్ లోకనాథ్ పిళ్లై, సర్పంచ్ ధనంజయల్ రెడ్డి పర్యవేక్షణలో ప్రజలకు సౌకర్యాలు కల్పించి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, ఎస్ఆర్ పురం వైద్యాధికారి డాక్టర్ పల్లవి, డాక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, డాక్టర్ గౌరీ, గ్రామ సెక్రెటరీ జోష్న, జనార్ధన్, ఎంపిటిసి లోకనాథరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ మణి, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో..

యాదమరి: జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేను మంగళవారం మండలంలోని మొలకమడుగులో సిహెచ్ఓ లక్ష్మీనారాయణ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సుష్మిత, ఆశా కార్యకర్త భువనేశ్వరి తదితరులు ఉన్నారు.

బంగారుపాళ్యంలో

బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి పంచాయతీలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ శాలిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మొగసాల రెడ్డప్ప హాజరై క్యాంపును పరిశీలించారు. కార్యక్రమంలో లక్కనపల్లి సర్పంచ్ క్రిష్ణా రెడ్డి, వైస్ సర్పంచ్ రాజేంద్ర, నాయకులు రఘురామరెడ్డి, మణి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దనపాల్, ఖాదర్ బాషా, ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు, ఆనంద్ రెడ్డి, రమేష్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు..

సోమల: మండలంలోని వల్లిగట్ల పంచాయతీలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమం ద్వారా 332 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్‌ఎంటి96, షుగర్ వ్యాధి86, ఆర్ బి ఎస్34 మందికి పరీక్షలు నిర్వహించారు. 6 మందిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేసినట్లు వైద్యాధికారి విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, నాయకులు నాగేశ్వరరావు, అమాస మోహన్, బాలసుబ్రమణ్యం, వైద్యులు సోమేశ్వర రెడ్డి, స్నిద్ధ, నరసింహులు, పంచాయతీ కార్యదర్శి సునీత గ్రామస్తులు పాల్గొన్నారు.

శాంతిపురం: మండలంలోని 121పెద్దూరులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, రెస్కో డైరెక్టర్ రామకష్ణ, ఎంపిటీసీ రవి ఆరోగ్య కిట్టులను హెల్త్ కార్డులను పంపిణీ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న పోకల అశోక్ కుమార్

ఈ కార్యక్రమంలోఎంపీడీవో హేమమాలిని, మెడికల్ ఆఫీసర్‌లు హరినాథ్ రెడ్డి, డాక్టర్ వంశి క్రిష్ణ, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శివకుమారి, డాక్టర్ సుమలత, డాక్టర్ రాయ్, సిబ్బంది పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: మండలంలోని కలిజవేడు గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. మంగళవారం ఈ క్యాంప్‌లో 301 మందికి వైద్య పరీక్షలు చేయగా, వారిలో నలుగురిని ఆపరేషన్ కోసం రెఫర్ చేశారు. ఈ క్యాంపు ను డీఐఓ డాక్టర్ రవిరాజు తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జైన్ ఫ్యాక్టరీ వైఎస్సార్ టీయుసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సుబ్రమణ్యంరెడ్డి, తహశీల్దార్ ఇన్బనాథన్, మండలి పరిషత్ ఏవో సుధాకర్, గంగాధర నెల్లూరు, తూగుండ్రం పీహెచ్ సీల డాక్టర్స్ దుర్గా దేవి, దివ్య, ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి రజని, సూపర్ వైజర్ లు ధర్మేంద్ర, షైలా, ఎఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పీలు, అంగన్వాడి వర్కర్స్, అషా వర్కర్స్ ప్రజలు పాల్గొన్నారు.

పులిచెర్ల: మండలంలోని వెంకటదాసరిపల్లె సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ లక్ష్మి దామోదర్ అధ్యక్షతన నిర్వహించారు. టిటిడి బోర్డు మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్ పాల్గొని వైద్య శిబిరాన్ని పరిశీలించారు. 457 మందికి వెద్యులు పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు నాదమునిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నాగరాజప్రసాద్, ఎంపీడీఓ రాజశేఖర్, ఎంఇఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, ఎంపీటీసీ సభ్యులు పోకలచంద్ర, సర్పంచులు లక్ష్మీ దామోదర్, ప్రతాపరెడ్డి, నాయకులు గోవిందరెడ్డి, శ్రీనివాసులు, పోకల గంగయ్య, ద్వారక, కష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

యాదమరిలో..

IN THE COURT OF THE 2nd ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No.442 of 2021
I.A.No.695 of 2018
O.S.No.606 of 2018
Between:
V.Venkatesulu & another ...Petitioners/Plaintiffs
And:
S.Panchalamma(died) & others ...Respondents/Defendants
NOTICE TO THE 3RD RESPONDENT/3RD DEFENDANT
To
S.Bhaskar, S/o Late Subbaiah, Hindu, R/at Eguva Pathapalyem Village,Madireddipalli Post, Yadamari Mandal,Chittoor District
Sir, Please take notice that above named petitioners/plaintiffs filed the above case against you and others for grant of permanent injunction and above I.A.No.442/2021 to implead the proposed parties as defendants No.4 to 6 and the above case is posted to **31-10-2023** for your appearance before the said court. Please be present either in person or through an advocate on the said date at about 10-30 A.M and to raise your objectios if any, failing which the matter will be decided as exparte inyour absence.
Sd/-N.SARAVANA KUMAR
Advocate for Petitioners/Plaintiffs
Chittoor, Date. 10-10-2023

IN THE COURT OF THE 2nd ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No.441 of 2021
O.S.No.606 of 2018
Between:
V.Venkatesulu & another ...Petitioners/Plaintiffs
And:
S.Panchalamma(died) & others ...Respondents/Defendants
NOTICE TO THE 3RD RESPONDENT/3RD DEFENDANT
To
S.Bhaskar, S/o Late Subbaiah, Hindu, R/at Eguva Pathapalyem Village,Madireddipalli Post, Yadamari Mandal,Chittoor District
Sir, Please take notice that above named petitioners/plaintiffs filed the above case against you and others for grant of permanent injunction and above I.A.No.441/2021 to implead the proposed parties as defendants No.4 to 6 and the above case is posted to **31-10-2023** for your appearance before the said court. Please be present either in person or through an advocate on the said date at about 10-30 A.M and to raise your objectios if any, failing which the matter will be decided as exparte inyour absence.
Sd/-N.SARAVANA KUMAR
Advocate for Petitioners/Plaintiffs
Chittoor, Date. 10-10-2023